www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా శత వసంతాల వేడుకలో పాల్గొనడం ఒక అరుదైన సందర్భం. చరిత్రలో కాంగ్రెస్ - కమ్యూనిస్టుల మైత్రి సంచలనాత్మక రాజకీయ ఫలితాలనే కాదు దేశ ప్రజల పక్షాన చరిత్రాత్మక విధాన నిర్ణయాలు తీసుకోవడంలోనూ కలిసి పని చేసిన సందర్భాలు ఉన్నాయి. మళ్లీ ఐక్యంగా పోరాడి కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించి రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కావాల్సిన అవసరం ఉంది.

యాదాద్రి భువనగిరి | సోమవారం 19, జనవరి 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసాచారి | సంపుటి : 01 | సంచిక: 234 | పేజీలు: 08 | వెల: 5/-

# మున్సిపల్ ఎన్నికలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్..

- మేడారంలో సమావేశం.. కీలక నిర్ణయాలు
- 2027 గోదావరి పుష్కరాలకు ఏర్పాట్లు
- మెట్రో రెండో దశ భూసేకరణకు పచ్చజెండా
- 2,787 కోట్లు కేటాయించాలని నిర్ణయం

### రాష్ట్ర రాజకీయ చరిత్రలో అరుదైన ఘట్టం.. మేడారంలో కేబినెట్ భేటీ

### ఫిబ్రవరిలోనే మున్సిపల్ ఎన్నికలు : మంత్రి పొంగులేటి




**హైదరాబాద్,జనవరి18(వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరిలోనే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. వీలైనంత త్వరగా మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మేడారంలో సీఎం రేవంత్ ఆధ్వర్యంలో జరిగిన కేబినెట్ భేటీ ముగిసిన అనంతరం మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

రాష్ట్రంలో పదవీ కాలం ముగిసిన 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో 2996 వార్డులు, డివిజన్లలో ఎన్నికలు జరపాల్సి ఉంది. డెడికేటెడ్ కమిషన్ నివేదిక ప్రకారం రిజర్వేషన్ల ప్రక్రియ కూడా పూర్తి అయింది. అందుకే ఫిబ్రవరిలోనే మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 15న శివరాత్రి ఉంది.. 16న రంజాన్ ఉంది.. ఆ తర్వాత పిల్లలకు ఎగ్జామ్స్ ఉంటాయి కాబట్టి.. వీలైనంత త్వరగా ఎన్నికలు జరపాలని ఏకగ్రీవంగా రాష్ట్ర కేబినెట్ ఆమోదించడం జరిగింది అని పొంగులేటి పేర్కొన్నారు.ఎన్నికల ప్రక్రియకు ఇబ్బంది లేకుండా ఎన్నికల షెడ్యూల్ రూపొందించుకోవాలని కేబినెట్ అధికారులకు సూచించింది అని ఆయన తెలిపారు.

2027 జూలై 27 నుంచి ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు రాష్ట్రంలో గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న అన్ని ప్రధాన ఆలయాలు, పురాతన ఆలయాల అభివృద్ధి, ఎకో టూరిజం అభివృద్ధి చేసేందుకు త్వరలో కేబినెట్ సబ్ వేయాలని నిర్ణయం తీసుకుంది. బాసర నుంచి భద్రాచలం వరకు ఒక సర్క్యూట్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని నిర్ణయం తీసుకున్నాం. దేవాదాయ, రెవెన్యూ, అటవీ, పర్యాటక, పురాతత్వ శాఖల సంయుక్తంగా డీటేయిల్ రిపోర్ట్ తయారు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాం. మార్చి 31 నాటికి ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి పేర్కొన్నారు.

హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-I ప్రాజెక్ట్‌ను ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునేందుకు సంబంధించి ఇంతవరకు జరిగిన పురోగతిని కేబినెట్ సమీక్షించింది. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయం తీసుకుంది. మెట్రో ఫేజ్-IIAలోని నాలుగు కారిడార్లు, ఫేజ్-IIBలోని మూడు కారిడార్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్నాయి. ఈలోపు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర మంత్రివర్గం

మిగతా 2లో..

## ముఖ్యమంత్రివా.. ముఠా నాయకుడివా..



- సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజం
- బిఆర్ఎస్ జెండా గద్దెలు కూల్చాలన్నారంటూ తీవ్ర ఆగ్రహం
- శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా సీఎం వ్యాఖ్యలున్నాయని ఆరోపణ
- సీఎం రేవంత్‌పై చర్యలు తీసుకోవాలని డీజీపీని డిమాండ్ చేసిన కేటీఆర్
- పాత బాస్ ఆదేశాలతోనే రేవంత్ పనిచేస్తున్నారని విమర్శ

**హైదరాబాద్,జనవరి18(వార్త వేదిక సూర్య):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విరుచుకుపడ్డారు. బీఆరఎస్ జెండా గద్దెలను ధ్వంసం చేయాలంటూ సీఎం మాట్లాడడం ఏంటంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన ముఖ్య మంత్రి, హోంమంత్రి పదవుల్లో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. "ముఖ్యమంత్రివా లేక ముఠా నాయకుడివా" అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధమైన బాధ్యతలను మరిచి, అసాంఘిక చర్యలను ప్రోత్సహించేలా మాట్లాడటం ద్వారా సీఎం తన స్థాయిని దిగజార్చుకున్నారని విమర్శించారు.

తెలంగాణ ప్రజల గుండెల్లో గులాబీ జెండాకు ఉన్న స్థానాన్ని చూసి ముఖ్యమంత్రికి మైండ్ బ్లాక్ అయినట్లుందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రెండేళ్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయిందని, తీవ్ర ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే సీఎంకు మతిభ్రమించిందని, ఆయన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని అన్నారు.

మిగతా 2లో..

## కాంగ్రెస్‌లో చేరి పెద్ద తప్పు చేశాను..

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి హాట్‌కామెంట్స్...



**హైదరాబాద్,జనవరి18(వార్త వేదిక సూర్య):**

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం జీఎమ్మార్ ఫంక్షన్ హాల్లో జరిగిన అనుచరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో కొన్ని పరిస్థితుల వల్ల తప్పటడుగు వేసి కాంగ్రెస్‌లో చేరానని.. దానివల్ల కనీసం వెంట్రుక వంతు కూడా లాభం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూడుసార్లు తనను ఎమ్మెల్యేగా గెలిపించిన బీఆరఎస్ పార్టీ పట్ల కృతజ్ఞతగా.. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని 5 మున్సిపాలిటీల్లోని 104 మంది కౌన్సిలర్లను గెలిపించేలా విభాగాల వారీగా కృషి చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించాయి. ఆదివారం పటాన్‌చెరులోని జీఎమ్మార్ ఫంక్షన్ హాల్లో తన ముఖ్యఅనుచరులతో నిర్వహించిన అంతర్గత సమావేశంలో ఆయన కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. మున్సిపల్ ఎన్నికల సన్నాహకాల్లో భాగంగా జరిగిన ఈ భేటీలో ఆయన చేసిన పశ్చాత్తాప వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తన కేడర్‌ను ఉద్దేశించి మహిపాల్ రెడ్డి ఏమన్నారంటే.. గతంలో నెలకొన్న కొన్ని అనివార్య పరిస్థితుల వల్ల.. ఒత్తిడికి లోనై తప్పటడుగు వేశాను. ఆ నిర్ణయంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరాల్సి వచ్చింది.. కాంగ్రెస్ పార్టీలో చేరడం వల్ల వ్యక్తిగతంగా నాకు గానీ.. నా నియోజకవర్గ అభివృద్ధికి గానీ.. నన్ను నమ్ముకున్న ప్రజలకు గానీ కనీసం వెంట్రుక వంతు కూడా లాభం జరగలేదన్నారు.

## మారిన రిజర్వేషన్లు... తారుమారైన లెక్కలు..

### మోత్కూరులో వైస్ చైర్మెన్ పదవి కోసం ఆశావహుల పోటా పోటీ...

**మోత్కూరు,జనవరి 18(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీలో ఎన్నికల రాజకీయాలు కొత్త మలుపు తిరుగుతున్నాయి. మున్సిపల్ రిజర్వేషన్లు అధికారికంగా ఖరారు కావడంతో, ప్రస్తుతం అందరి దృష్టి మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిపైనే కేంద్రీకరించారు. . చైర్మన్ పదవి ఎస్సీ మహిళ'కు రిజర్వ్ కావడంతో, ఇతర సామాజిక వర్గాలకు చెందిన సీనియర్ నేతలు, రాజకీయంగా బలమైన అభ్యర్థులు వైస్ చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. ప్రధానంగా 1 వార్డు జనరల్

మిగతా 2లో..




## తల్లుల ఆశీర్వాదంతోనే అధికారంలోకి వచ్చాం

### - సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,జనవరి18(వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో ప్రజా కంఠక పాలనను గద్దె దించాలని నేను, సీతక్క ఫిబ్రవరి 6, 2023న ఇక్కడి నుంచే పాదయాత్ర ప్రారంభించా.. తల్లుల ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మేడారం అభివృద్ధి చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని సీఎం తెలిపారు. మేడారంలో కేబినెట్ భేటీ ముగిసిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన గిరిజనుల సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించిన అనంతరం వారిని ఉద్దేశించి రేవంత్ ప్రసంగించారు.ఆదివాసీ గిరిజన సోదరులందరికీ సమ్మక్క సారలమ్మ జాతర శుభాకాంక్షలు. నేడు సమ్మక్క సారలమ్మ పాదాల సాక్షిగా తెలంగాణ ప్రభుత్వం తరలివచ్చి ఇక్కడ్నుంచే ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయాలను, ప్రభుత్వ పరిపాలనను మేడారానికి తరలించి ఈ కార్యక్రమంలో నాతో పాటు వచ్చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సహచర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు వేలాది మంది భక్తులు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు అని సీఎం తెలిపారు. ఉమ్మడి ఏపీలో కానీ, తెలంగాణ రాష్ట్రంలో కాని హైదరాబాద్ దాటి బయట మంత్రివర్గం ఏర్పాటు చేసుకున్న సందర్భాల్లేవు. ఈ వనదేవతల చెంతన మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేద్దామంటే బ్రహ్మాండంగా బాగుంటుందని అందరూ ముందుకు వచ్చి సహకరించారు అని సీఎం గుర్తు చేశారు.

ధీరత్వమే దైవత్వంగా మారిన చారిత్రాత్మక సత్యం మేడారం మహోత్సవం. ఆనాడు గుడి లేని తల్లులను గుండె నిండా తలుచుకునే అతిపెద్ద జాతర మేడారం జాతర. ఈ జాతరకు సమ్మక్క సారలమ్మ దేవతలకు మానవులుగా పుట్టి తమను


మిగతా 2లో..

## మహా జంగిల్‌రాజ్‌ను అంతం చేస్తాం..

### కేంద్ర పథకాలను టీఎంసీ సర్కారు అడ్డుకుంటోంది

### ఓట్ల కోసం అక్రమ వసలదారులకు మద్దతు

### బెంగాల్ ర్యాలీలో మోదీ



**సింగూరు/కలియాబోర్, జనవరి 18:** తృణమూల్ కాంగ్రెస్ పాలనలోని 'మహా జంగిల్ రాజ్'కు వీడ్కోలు పలకడానికి పశ్చిమ బెంగాల్ సిద్ధంగా ఉందని ప్రధాని మోదీ అన్నారు. ఎన్డీయే బిహార్‌లో 'జంగిల్ రాజ్'ను అంతం చేసిందని గుర్తుచేశారు. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లా సింగూర్‌లో, అస్సాం రాష్ట్రం కలియాబోర్‌లో ఆదివారం నిర్వహించిన ర్యాలీల్లో మోదీ ప్రసంగించారు. "ఇండియా గేట్ ముందు సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ప్రతిష్ఠించింది బీజేపీ ప్రభుత్వమే. మొదటిసారిగా ఆజాద్ హింద్ ఫౌజ్ సేవలకు ఎర్రకోట వద్ద గౌరవం లభించింది. అండమాన్ నికోబార్ దీవుల్లోని ఒక ద్వీపానికి నేతాజీ పేరు పెట్టాం. మీరు ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నప్పుడే బెంగాలీ భాషకు శాస్త్రీయ హోదా దక్కింది. బీజేపీ ప్రభుత్వం చేసిన ప్రయత్నాల వల్లే దుర్గా పూజకు యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా లభించింది. ఒక్క మోదీకి మాత్రమే బెంగాల్‌పై ఇంత ప్రేమ ఉంది' అని ఆయన పేర్కొన్నారు. బెంగాల్‌కు చెందిన రాజారామ్మోహన్ రాయ్, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, స్వామి వివేకానంద వంటి మహనీయులను జాతీయ స్థాయిలో గౌరవించింది తమ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. కేంద్ర పథకాలను బెంగాల్ ప్రజలకు అందకుండా టీఎంసీ ప్రభుత్వం అడ్డుకుంటోందని మోదీ ఆరోపించారు. బెంగాల్ పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని తొలగించాలో, వద్దో చెప్పాలని ప్రజలను మోదీ కోరారు. రాజకీయ ప్రయోజనాలు, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం టీఎంసీ ప్రభుత్వం చొరబాటుదారులకు మద్దతు ఇస్తూ దేశ భద్రతను ప్రమాదంలోని నెడుతోందని మోదీ ఆరోపించారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**దూడల బిక్షం బిజెపి మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ మార్గం పూజ, శివకృష్ణ యాదవ్ కౌన్సిలర్ అభ్యర్థి**

చౌటుప్పల్, జనవరి 18(వార్త వేదిక సూర్య): చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 14వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మార్గం పూజ శివకృష్ణ యాదవ్ నూతన క్యాలెండర్లను ఆవిష్కరించిన బిజెపి మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం. తదనంతరం వారు మాట్లాడుతూ పూజ శివకృష్ణ యాదవ్ పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం సేవలందించే వ్యక్తి అని మరియు 14వ వార్డు అభివృద్ధిలో తను ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంతంగి మాజీ సర్పంచ్ బాతురాజు సత్యం,కట్ట కృష్ణ,పంతంగి ఉపసర్పంచ్ బోయ సదానందం,దిండు భాస్కర్, అల్మాస్పేట గౌతమ్,పోరగంటి భాను,పబ్బు వంశీ,పల్చం కిషోర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

గట్టుప్పల, జనవరి 18(వార్త వేదిక సూర్య): గట్టుప్పల మండల కేంద్రంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఎం.డి పాషా ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ నామని జగన్నాథం పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల




వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ప్రతి పేదవారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. సినీ నటుడు గా సినీ పరిశ్రమలో లో గొప్ప పేరొందిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెట్టుగళ్ళ ఆంజయ్య, నర్సింహ, యదయ్య, పెదగని రాములు,చింతకాయల రాజు,సైదులు, తిమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు

## మారిన రిజర్వేషన్లు... తారుమారైన లెక్కలు..

(మొదటి పేజీ తరువాయి)

కావడంతో ఈ స్థానంలో గెలిచి మున్సిపాలిటీలో కీలకమైన వైస్ చైర్మన్ హోదాను దక్కించుకోవాలని ఆశావహులు గట్టి ప్రయత్నాలు మొదలుపెట్టారు. గతంలో చైర్మన్ రేసులో ఉంటామని భావించిన వారు కూడా ప్రస్తుతం రిజర్వేషన్ల మార్పుతో వైస్ చైర్మన్ పదవిపైనే కన్నేశారు. ఈ నేపథ్యంలోనే పట్టణ రాజకీయాల్లో 1వ వార్డు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారింది. జనరల్ కేటగిరీ కావడంతో ఇక్కడ పోటీ చేసేందుకు ఆశావహుల సంఖ్య భారీగా పెరిగింది. పార్టీల పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న అభ్యర్థులు, తమకే ఈ 1వ,వార్డు అవకాశం ఇవ్వాలని ఒత్తిడి తీసుకువస్తున్నారు.. చైర్మన్ పదవి ఎస్సీ మహిళకు కేటాయించిన నేపథ్యంలో, పాలన, రాజకీయ నిర్ణయాలల్లోనూ వైస్ చైర్మన్ పాత్ర కీలకంగా మారుతుందని భావిస్తున్న నేతలు ఈ పదవి కోసం నువ్వా నేనా అన్నట్లుగా పోటీ పడుతున్నారు.. రెండో వార్డులో గెలిచిన వారు చైర్మన్ అవుతారని ప్రచారం జరుగుతుండగా, ఒకటో వార్డు అభ్యర్థులు వైస్ చైర్మన్ రేసులో ముందుంటారనే చర్చ జోరుగా సాగుతోంది. పార్టీల పెద్దలు కూడా పెరుగుతున్న ఆశావహుల సంఖ్యను చూసి తలలు పట్టుకుంటున్నారు. జనరల్ వార్డుల్లో పోటీని తగ్గించి, సమర్థులైన అభ్యర్థులను ఎంపిక చేయడం వారికి సవాల్ గా మారింది. ఇప్పటికే ఆశావహుల నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను స్థానిక ఎమ్మెల్యే పేర్లు సేకరించి కార్యక్రమం మొదలుపెట్టిన నాయకత్వం అసంతృప్తి తలెత్తకుండా జాగ్రత్తలు పడుతుంది. కొత్తగా రాజకీయాల్లోకి రానివాలనుకుంటున్నా వారితో పాటు పాత కాంగ్రెస్ నేతలు కూడా ఈ వైస్ చైర్మన్ పై మక్కువ చూపుతున్నారు. మోత్కూరు మున్సిపాలిటీలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాజకీయ వాతావరణం వేడెక్కుతుంది. మారిన సమీకరణలతో పాటు గెలుపు గుర్రాలను పార్టీలు నిమగ్నమయ్యారు. అభ్యర్థుల గతంలో లాగా తమకు అనుకూలమైన వార్డులను అస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నారు. ఆయా పార్టీలు ఉన్న నాయకత్వాలు ఆయా వార్డులలో ఎవరిని ఎంపిక చేస్తుందో రానున్న అతి కొద్దిరోజుల్లో తెరపడనుంది.

## ముఖ్యమంత్రివా..? ముఠా నాయకుడివా..?

(మొదటి పేజీ తరువాయి)

సోషల్ మీడియాలో చిన్న పోస్టు పెడితేనే కేసులు పెట్టి అరెస్టులు చేసే పోలీసు శాఖ, ఇప్పుడు నేరుగా హింసను ప్రేరేపించేలా మాట్లాడిన ముఖ్యమంత్రిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలపై రాష్ట్ర డీజీపీ తక్షణమే స్పందించి, సీఎంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆరఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉంటూ రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీ పాట పాడటం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని కేటీఆర్ ఆరోపించారు. గత రెండేళ్లుగా తన పాత బాస్ ఆదేశాల మేరకే తెలంగాణ జలహక్కులను కాలరాశారని, నేటి వ్యాఖ్యలతో ఆయన నిజస్వరూపం బట్టబయలైందని అన్నారు. కాంగ్రెస్ మునిగిపోయే నావ అని అర్థం కావడంతోనే, దాని నుంచి బయటకు దూకేందుకు రేవంత్ రంగం సిద్ధం చేసుకుంటున్నారని విమర్శించారు.

ఒకవైపు బీజేపీతో చీకటి ఒప్పందాలు, మరోవైపు టీడీపీని రాష్ట్రంపై రుద్దే ప్రయత్నాలను తెలంగాణ సమాజం తిప్పికొడుతుందని హెచ్చరించారు. నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో తెలంగాణకు ద్రోహం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని కేటీఆర్ స్పష్టం చేశారు.







# మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ జన్మదిన వేడుకలు

## గజమాలతో సత్కరించిన కాంగ్రెస్ శ్రేణులు

చౌటుప్పల్, జనవరి 18(వార్త వేదిక సూర్య): మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్ జన్మదిన సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు గౌడ్ గారికి చౌటుప్పల బస్టాండ్ వద్ద నాయకులు గజమాలతో స్వాగతం పలికారు అనంతరం కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు కాంగ్రెస్ నాయకులు మునుగోడు ఎన్నికలు ఇంచార్జ్ పప్పు రాజు గౌడ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి



చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, కొయ్యడ సైదులు గౌడ్, బత్తుల విప్లవ కుమార్ సందగల సతీష్ గౌడ్, బొబ్బిర్ల మురళి, ఎండి. బాబా షరీఫ్, దేప రాజు, మలిగే మల్లేశం, పోలోజు



శ్రీనివాసాచారి, ఎరుకల సాయి, చింతల మహేందర్, కాలువ మధు ముదిరాజ్, ఎండి ఆజాం తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు జయంతి వేడుకలు

చౌటుప్పల్, జనవరి 18(వార్త వేదిక సూర్య): చౌటుప్పల్ మండల కేంద్రంలోనీ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతినీ పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళిలు అర్పించడం జరిగింది చౌటుప్పల్ మున్సిపాలిటీలోని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్వర్గీయ నంద మూరి తారక రామారావు 1983లో పార్టీ స్థాపించి అధికారంలోకి రాగానే పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసినం మండలాలను ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీ రామారావుది అని తెలిపారు. అదేవిధంగా ఎన్టీఆర్ సీనిరంగ చరిత్రలో తెలుగు రాజకీయాలలో సృష్టించిన మహానుభావులు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు .రాబోయే మున్సిపాలిటీ ,జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీచేసి, జెండా ఎగరవేస్తామని ఆయన అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోనీ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి నీ పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళిలు అర్పించడం జరిగింది చౌటుప్పల్ మున్సిపాలిటీలోని నిర్వహించారు. అనం




తరం ఆయన మాట్లాడుతూ, స్వర్గీయ నందమూరి తారక రామారావు 1983లో పార్టీ స్థాపించి అధికారంలోకి రాగానే పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసినం మండలాలను ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీ రామారావుది అని తెలిపారు. అదేవిధంగా ఎన్టీఆర్ సీనిరంగ చరిత్రలో తెలుగు రాజకీయాలలో సృష్టించిన మహానుభావులు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు.

రాబోయే మున్సిపాలిటీ ,జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీచేసి,జెండా ఎగరవేస్తామని ఆయన అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోనీ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి నీ పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళిలు అర్పించడం జరిగింది

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్వర్గీయ నందమూరి తారక రామారావు 1983లో పార్టీ స్థాపించి అధికారంలోకి రాగానే పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసినం మండలాలను ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీ రామారావుది అని తెలిపారు. అదేవిధంగా ఎన్టీఆర్ సీనిరంగ చరిత్రలో తెలుగు రాజకీయాలలో సృష్టించిన మహానుభావులు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు.

రాబోయే మున్సిపాలిటీ ,జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీచేసి,జెండా ఎగరవేస్తామని ఆయన అన్నారు. నల్ల పర్వతాలు ఉపాధ్యక్షుడు మారగోని అశోక్ గౌడ్ ఉపాఅధ్యక్షుడు వర్కాల వెంకటేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి గుమ్మడి అంజిరెడ్డి, తడక కోటేశ్వర్ , బొంగు బాదుషా గౌడ్, పోలోజు గోవిందా చారి, గోసుకొండ వెంకటేష్, యు శ్రీను గౌడ్, చిట్కా అశోక్ గౌడ్, బోదుల గణేష్, ఉపేందర్ చారి, అంతటి కృష్ణయ్య , సిగ్గిరెడ్డి సురేందర్ రెడ్డి, బిగ్గీ మహేష్, శివగోని రమేష్ గౌడ్, చిన్నం కృష్ణ, గుర్రం నరసింహ, గుర్రం కృష్ణ, ముమ్మడి లింగాచారి, బొడ్డు రాందాసు, ప్రచార కార్యదర్శి కృష్ణ తేజ, యాట వెంకటేష్, కొండూరు నరసింహ, ముత్యాల పాపిరెడ్డి, కందకట్ల రామకృష్ణ, తీగుల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్..

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయం తీసుకుంది. రూ.2,787 కోట్ల అంచనా వ్యయమయ్యే భూ సేకరణ ప్రతిపాదనలను మంత్రివర్గం ఆమోదించింది అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

నల్గొండ జిల్లా మహాత్మాగాంధీ యూనివర్సిటీ లా కాలేజీలో 24 కొత్త పోస్టులు, ఫార్మసీ కాలేజీలో 28 కొత్త పోస్టులు మంజూరుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో రిజిస్ట్రార్ పోస్టుకు ఆమోదం తెలిపింది. హైదరాబాద్ సమీపంలోని అబ్దుల్లాపూర్ మండలంలో ఎకో టౌన్ డెవలప్మెంట్‌కుTGIICకి





494 ఎకరాల భూమిని కేటాయించేందుకు కేబినెట్ అనుమతి ఇచ్చింది.

హైదరాబాద్ సిటీలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు బంజారాహిల్స్‌లోని ICCC నుంచి శిల్పా లే అవుట్ రోడ్డు వరకు కొత్తగా 9 కి.మీ. కొత్త రోడ్డు నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ములుగు జిల్లాలో కొత్తగా పొట్లాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును కేబినెట్ ఆమోదించింది. రామప్ప చెరువు నుంచి నీటిని లిఫ్ట్ చేసి ములుగు జిల్లాలోని 5 గ్రామాలు, 30 చెరువులు, కుంటలను నింపడంతో పాటు.. 7500 ఎకరాల ఆయకట్టుకు నీటిని అందించనుంది. రూ.143 కోట్ల అంచనా వ్యయంతో ఈ స్కీం చేపట్టనుంది అని మీడియాకు మంత్రులు తెలిపారు.

## తల్లుల ఆశీర్వాదంతోనే అధికారంలోకి వచ్చాం

(మొదటి పేజీ తరువాయి) నమ్మిన జనం కోసం కాకతీయుల మీద కత్తి దూసిన వీరవనితలు. ఆ స్ఫూర్తితో తెలంగాణలో జరుగుతున్న ప్రజా కంతక పాలనను అంతమొందించాలని ఫిబ్రవరి 6, 2023 నాడు ఇక్కడ్నుంచే హత్ సే హత్ జూడో యాత్రను ప్రారంభించి ఆనాడే నేను సీతక్క ముఖ్యమైన నాయకులందరం కూడ సమ్మక్క సారాలమ్మను సందర్శించుకుని ప్రతిన బూనాం. ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం.. ఈ ప్రాంతాన్ని ప్రపంచానికి ఆదర్శంగా ఉండే విధంగా గొప్పగా అభివృద్ధి చేస్తామని మాటిచ్చాం. ఇచ్చిన మాట ప్రకారం ఈ ప్రాంతాన్ని ప్రపంచ పుణ్యక్షేత్రంగా, ఉత్తరాదిలో కుంభమేళా ఉంటే, దక్షిణాదిలో సమ్మక్క సారలమ్మ కుంభమేళా నిర్వహించి, గిరిజనేతరులను ఇక్కడికి రప్పించే విధంగా అద్భుతంగా చారిత్రాత్మక కట్టడాలను కట్టాలని నిధులు మంజూరు చేశాం. దేవాదాయ శాఖ మంత్రిగా కొండా సురేఖ, మా ఇంటి ఆడబిడ్డ సీతక్క కలిసి తల్లీబిడ్డలైన సమ్మక్క సారలమ్మ జాతరకు ఏర్పాట్లు చేయడం నిజంగా యాదృచ్ఛికమేమో కానీ ఇది దైవాపేక్ష అని భావిస్తున్నాను. ఇద్దరు ఆడబిడ్డల నేతృత్వంలో జాతరకు ఏర్పాట్లు చేసే అవకాశం సోదరిమణులతో పాటు నాకు ఇచ్చాడు. ఇదొక అద్భుతమైన సన్నివేశం అని రేవంత్ పేర్కొన్నారు.

మేడారం అభివృద్ధి పనులు వంద రోజుల్లో పూర్తి చేయాలని అంటే అందరూ ఆశ్చర్యపోయారు. ఏది ఏమైనా ఆరునూరైనా జనవరి 28వ తేదీలోపు ఇక్కడ పనులు పూర్తి చేయాలి అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి బాధ్యత అప్పజెప్పితే.. ఇక్కడే ఉండి ప్రతి పసందర్భంలో పర్యవేక్షిస్తూ పనులను కొనసాగించారు. ఆర్థిక మంత్రి అవసరం మేరకు నిధులు మంజూరు చేశారు.

మొత్తంగా అనుకున్న సమ యానికి పనులు పూర్తయ్యాయని రేవంత్ తెలిపారు.

ప్రతి మనిషి 50 ఏండ్లో, 60 ఏండ్లో జీవిస్తాడు. ఆ మనిషి మరణించిన తర్వాత ఏమైనా ప్రజలకు ఉపయోగపడే పని చేసిండా అని తిరిగి చూసుకుంటే శూన్యం కనిపిస్తది. నాకు మరణం కలిగినప్పుడు నేను



వెనక్కి తిగిరి చూసుకున్నప్పుడు ఈ జాతరకు అద్భుతమైన ఏర్పాట్లు చేసి ఒక పుణ్యక్షేత్రం అందించిన సంతృప్తి కలుగుతుంది. 800 ఏండ్ల చరిత్ర కలిగిన సమ్మక్క, సారలమ్మలు కాకతీయులపై పౌరుషాన్ని ప్రదర్శించి కత్తి దూసిన ఆడబిడ్డల జాతరకు ఏర్పాట్లు చేయడం గుర్తిండిపోయే సన్నివేశం అని సీఎం పేర్కొన్నారు.

ఫిబ్రవరి 6, 2023లో ఇచ్చిన మాట ప్రకారం మంత్రి వర్గాన్ని ఇక్కడికి తీసుకొచ్చి.. మొక్కును చెల్లించుకున్నాం. కచ్చితంగా ఇక్కడ తిరుపతి స్థాయిలో, కుంభమేళా స్థాయిలో భక్తులు నిరంతరం వస్తూనే ఉంటారు.. ఏర్పాట్లు అభివృద్ధి చేస్తాం. జంపన్నవాగుతో పాటు వసతులు మెరుగుపరుస్తాం. రామప్ప నుంచి లక్నవరం వరకు పైపులైన్‌తో జంపన్నవాగులో నిరంతరం నీళ్లు ఉండేలా చేస్తాం. పవిత్ర స్నానం చేసి అమ్మవారిని దర్శించుకునేందుకు శాశ్వతంగా నీటి సదుపాయం కల్పిస్తాం. ఎవరు ఏమనుకున్నా బాధ లేదు. ఇంత ఆలస్యమైనా వేలాది మంది ఎదురుచూస్తున్నారంటే ఒక్క మంచి పని చేసిందుకు ఆశీర్వదిస్తున్నారని భావిస్తున్నా. రేపు ఉదయం మేడారం ఆలయాన్ని భక్తులకు అంకితం చేస్తాం. మిగిలిన పనులను తొందర్లోనే పూర్తి చేసి ప్రతి ఏడాది కోట్లాడి మంది భక్తులు వచ్చేలా అభివృద్ధి చేస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.






## ఖమ్మంకు బయలు దేరిన సిపిఐ నాయకులు

**మోత్కూరు, జనవరి 18(వార్త వేదిక సూర్య):**
సిపిఐ శతజయంతి ఉత్సవాలలో భాగంగా నేడు ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభకు మోత్కూరు మండలంలోని వివిధ గ్రామాల సిపిఐ నాయకులు, కార్యకర్తలు మోత్కూరు పట్టణం నుండి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, గీతా పనివారాల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య , మండల నాయకులు నాయకులు తాడూరి లక్ష్మి నర్సయ్య, గొలుసుల యాదగిరి, పోచం కన్నయ్య, జంగ నర్సయ్య, పెండెం వెంకటేశ్వర్లు, జల్ది రాములు, కడమంచి వీరస్వామి తదితరులు వెళ్లిన వారిలో ఉన్నారు.

## ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**మోత్కూరు, జనవరి 18(వార్త వేదిక సూర్య):** పేదల సంక్షమానికి కోసం నిరంతరం పాటుపడిన మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు దామరోజు సత్యనారాయణ చారి పిలుపునిచ్చారు. ఆదివారం నాడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మోత్కూరులోని





అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం లక్ష్మీ నర్శింహ్మా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ముఖ్య మంత్రిగా పనిచేసిన ఎన్టీ రామారావు నిరుపేదలకు రెండు రూపాయలు కిలో బియ్యం లాంటి ప్రజా సంక్షేమ పథకాలు పేదల గుండెలల్లో స్థాయిగా నిలిచి పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు మెంట ఎల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి మహేశ్వరం వెంకటేశ్వర్లు, పట్టణ గౌరవ అధ్యక్షులు తిరుపతి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎండి. గాలిబ్, గోడిశాల శ్రీనివాస్ గౌడ్ , దేవర మల్లయ్య, చెరుకు దశరథ కుంచాల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## సీ.ఎం.ఆర్.ఎఫ్. పేదలకు ఒక వరం

**మోత్కూరు, జనవరి 18(వార్త వేదిక సూర్య):** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఒక వరం లాంటిదని భాజపా మండల ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశం అన్నారు. అడ్డ గూడూరు మండలం గట్టుసింగారం గ్రామానికి చెందిన మద్ది నవీన్ అనే యువకుడు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ అభయ హాస్పిటల్లో చికిత్స పొంధారు.నవీన్ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బాధిత



కుటుంబం నుంచి వివరాలు తెలుసుకున్న భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య ఆ హాస్పిటల్ నుంచి బిల్ పేపర్ సేకరించి కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి సహకారంతో సి.ఎం. సహాయనిధి 23000 వేలు ఆర్థిక సహాయం మంజూరు చేయించినట్లు మల్లేశం చెప్పారు. ఈ మంజూరైన చెక్కును ఆదివారం నాడు హైదరాబాద్ భాజపా రాష్ట్ర కార్యాలయంలో బాధితుడు నవీన్ కు కడియం రామచంద్రయ్య చేతుల మీదుగా అందజేసినట్లు తెలిపారు.

## శ్రీ రాజన్నమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500 మందికి జ్యూస్ పంపిణి

**మోత్కూరు,జనవరి 18(వార్త వేదిక సూర్య):** మండలంలోని పాటిమట్ల గ్రామంలో 500 మందికి నూర్ చారిటీ ఫౌండేషన్ డాబర్ వారి సహకారంతో శ్రీ రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు మ్యాంగో జ్యూస్ పంపిణీ చేసినట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఉదయ్ రెడ్డి, ఉపాధ్యక్షులు మనోజ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో




రాజమాత ఫౌండేషన్ సభ్యులు రాజేష్, సర్వారెడ్డి, చందు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ 100 వసంతాల బహిరంగ సభకు తరలివెళ్లిన ఏఐటీయూసీ కార్మికులు

**భువనగిరి, జనవరి 18(వార్త వేదిక సూర్య):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) దేశంలోని కార్మిక, రైతు, ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూ శతాబ్ద కాలంగా పోరాటాల బాటలో ముందుకు సాగుతున్న సిపిఐ పార్టీకి ప్రజలు అండగా నిలవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు.

ఆదివారం రోజున ఖమ్మంలో జరుగుతున్న సిపిఐ 100 వసంతాల బహిరంగ సభకు భువనగిరి పట్టణం నుండి వందలాది మంది ఏఐటీయూసీ కార్మికులు బయలుదేరారు.. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది కల్లూరి రవీందర్ రెడ్డి జెండా ఊపి బస్సు ర్యాలీని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఏర్పడిన సిపిఐ, స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నిర్వహించిన పోరాటంలో కీలక పాత్ర పోషించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామల భాస్కర్, మహిళా సమఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్,




సహాయ కార్యదర్శి చింతల మల్లేష్, నాయకులు పిన్నం జగన్, వల్దస్ నరసింహ, ముంతాజ్ బేగం, బాగుల వసంత, సంధ్య, కొత్త కృష్ణ, నీరుడు శేఖర్, జిన్నా రాజమణి, నిర్మల, ప్రభాకర్, వెంకటేష్, పోచయ్య, అశోక్, అందె కృష్ణ, పిన్నం జగన్, మడుగుల స్వామి, బొజ్జ గణేష్, గౌరవంతల శ్రీనివాస్, పల్లెర్ల మైసయ్య, జాంగిర్, ఏర్ర నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నూతన జెండాను ఆవిష్కరించిన బీజేపీ మండల అధ్యక్షుడు

**రామన్నపేట, జనవరి 18(వార్త వేదిక సూర్య):**
రామన్నపేట మండలంలోని నిధానపెల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు విచ్చేసి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నీ గ్రామాలలో ప్రజలు ఆదరిస్తున్నారని, ప్రతి గ్రామంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం వల్లనే గ్రామాలు అభివృద్ధి బాట పడుతున్నాయని, ఈరోజు గ్రామపంచాయతీలకు నిధులు కూడా కేంద్ర ప్రభుత్వం నేరుగా గ్రామ పంచాయతీ అకౌంట్లోనే వేయడం జరుగుతుందని,అలాగే మన రాష్ట్రంలో కూడా ఎన్నో మౌలిక వసతులు రోడ్లు కాలువలు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి ఒక్కటి నరేంద్ర మోడీ ప్రభుత్వం వల్లనే అభివృద్ధి చెందుతుంది అని రాబోయే రోజులలో తెలంగాణలో అధికారంలోకి వచ్చే పార్టీ బిజెపిని అని చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం




అంజయ్య, బిజెపి సీనియర్ నాయకులు దోగుపర్తి సుభాష్, ఏలే చంద్రశేఖర్, మాదురి ప్రభాకర్ రావు,యువ మోర్చా జిల్లా కార్యదర్శి అక్కినపల్లి సైదులు, పల్లపు దుర్గయ్య రాపోలు రమేష్ మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజన్, బట్టి రమేష్, బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట పట్టణంలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి

**రామన్నపేట,జనవరి 18(వార్త వేదిక సూర్య):**
విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు , పేదల పెన్నిధి , బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి , స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి వేడుకలను రామన్నపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం రామన్నపేట పట్టణంలో ఏరియా హాస్పిటల్లో ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా టిడిపి రామన్నపేట మండల నాయకులు ఎండీ ఫజల్,బత్తుల సత్తయ్య మాట్లాడుతూ,ఎన్టీఆర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే పేదలకు స్వేచ్ఛ స్వతంత్యాలు లభించాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వెనుకబడిన వర్గాల వారికి రాజకీయాలలో అవకాశాలు కల్పించిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది



నెలల్లోనే అధికారంలోకి రావడం ఒక చరిత్ర అయితే , తన పాలన దక్షతతో అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించి పేదల దేవుడుగా ఎన్టీఆర్ కీర్తించబడ్డాడన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం , మండల వ్యవస్థ ఏర్పాటు చేయడం, ఆడపిల్లకు ఆస్తిలో సమాన హక్కు చట్టాన్ని తీసుకురావడం లాంటి పథకాలు నేటికీ కొనసాగుతూ ఉన్నాయంటే అదే ఎన్టీఆర్ గొప్పతనం అన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎం.డీ ఫజల్, బత్తుల సత్తయ్య,పోచబోయిన మల్లేశం,ఉప్పల ప్రభాకర్, ఉప్పల సత్యనారాయణ, గంజి వీరయ్య, కట్ట మహేందర్,ఎండి సువియాన్, లింగస్వామి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం జరిగింది.








## సోదర ప్రేమను, ఐక్యతను పెంపొందించేందుకే లవ్ ఫెస్ట్ కార్యక్రమం

### ముఖ్య అతిథిగా మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం, జనవరి 18(వార్త వేదిక సూర్య):**
మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ ఎన్టీఆర్ నగర్ డివిజన్ లోని బాప్టిస్ట్ చర్చ్ లో క్రైస్తవ సంఘంలో సోదర ప్రేమ ఐక్యతను పెంపొందించేందుకై ఏర్పాటు చేసిన కార్యక్రమమే లవ్ ఫెస్ట్ అని ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు.
ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ అందరూ కలిసి భోజనం చేస్తూ ఫెలోషిప్ పంచుకుంటారు, అని ఇది ఒక మతపరమైన సామాజిక సమావేశం అని తెలిపారు, క్రైస్తవ మతంలో ముఖ్యంగా సంఘ సభ్యుల మధ్య ప్రేమను ఐక్యతను పెంపొందించడానికి ఈ భోజనం ఏర్పాటు చేస్తారు, ఈ సందర్భంగా తను చిన్నతనంలో మిషనరీ స్కూల్లో చదివానని, అప్పటి అనుభూతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ , ఆర్కే పురం డివిజన్ అధ్యక్షులు పెండ్యాల నగేష్, సీనియర్ నాయకులు సాజిద్ భాయ్, గొడుగు శ్రీను , రామ నర్సింహా గౌడ్ , వెంకటేష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించిన మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ సిఐ వెంకటేశ్వరరావు

**మహేశ్వరం, జనవరి 18(వార్త వేదిక సూర్య):**
మహేశ్వరం మండల కేంద్రంలోని మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ సిఐ వెంకటేశ్వరరావు, ఆధ్వర్యంలో రోడ్డు సురక్ష అభియాన్ రహదారి భద్రత అభియాన్ 2026పై ట్రాఫిక్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం వాహనదారులకు, మహేశ్వరంలో పోలీస్ లు ర్యాలీ నిర్వహించరు, ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు, ముఖ్యంగా వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాల గురించి, నష్టాల గురించి, చట్టపరమైన శిక్షలు చర్యలపై ప్రజలకు వివరించారు. మద్యం సేవించి వాహనం నడిపినట్లయితే జరిమానాలు, జైలు శిక్షలు, విధించే అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. అలాగే హెల్మెట్ సీట్ బెల్ట్ పెట్టుకొని డ్రైవింగ్ చేయాలని. మద్యం మత్తులో నిర్లక్ష్యంగా వాహనం నడపడం, తప్పు రాంగ్ రూట్లో వెళ్లడం, ట్రాఫిక్ సిగ్నల్ జంప్ చేయడం, అధిక వేగంతో వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం వంటి చర్యల వల్ల జరిగే తీవ్ర పరిణామాలను ప్రజలకు వివరించారు. ఇలాంటి తప్పిదాలకు పాల్పడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు కావడం, జైలు శిక్ష పడే అవకాశం ఉందనిహెచ్చరించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదానికి కారణమైతే, మీ కుటుంబ సభ్యులు రోడ్డున పడతారని తెలిపారు, ఏ ఉద్యోగైనా హెల్మెట్ ధరించుకొని ఆఫీసుకు వెళ్లాలి హెల్మెట్ లేకుండా ఏ ఉద్యోగి ఆఫీసుకు వెళ్లిన లోపలికి పర్మిషన్ ఇవ్వొద్దని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపిన వారు, ప్రభుత్వ ఉద్యోగులైతే, కోర్టు శిక్ష పడిన సందర్భంలో విధుల నుండి సస్పెండ్ చేయబడతారని స్పష్టం చేశారు.అదేవిధంగా సురక్షితంగా రోడ్డు దాటడం, లేన్ క్రమశిక్షణ పాటించడం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిబంధనలు పాటిస్తేనే ప్రాణాలు కాపాడుకోవచ్చని ప్రతి ఒక్క వాహనదారునికి అవగాహన తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మహేశ్వరం ట్రాఫిక్ సిఐ వెంకటేశ్వరరావు, మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు ,ఎస్ఐలు. ప్రసాద్. రాఘవేందర్. ధనుంజయ్. ట్రాఫిక్ ఎస్ఐ పాండు. మహేశ్వరం పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విబి జి రామ్ జి చట్టం జాతీయ విత్తన చట్టం, విద్యుత్ సవరణ బిల్లులను వెంటనే రద్దు చేయాలి



**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా**

**మోత్కూరు,జనవరి 18(వార్త వేదిక సూర్య):** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు, పెట్టు బడి దారులకు ఊడిగం చేస్తూ పేద, కర్షక, వ్యవసాయ కూలీలపైన బారం మోపుతున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం, సిఐటియు సంయుక్తంగా జిల్లా వ్యాప్తంగా చేపట్టిన కార్మికుల పోరుయాత్ర శనివారం రాత్రి మోత్కూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన లేబర్ కోడ్స్, విబి జి రామ్ జి చట్టం, జాతీయ విత్తన చట్టం, విద్యుత్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని, డిమాండ్ చేశారు.

నరేంద్ర.మోడీ అధికారం చేపట్టిన తర్వాత కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారి కార్మికులకు, కర్షకులకు, వ్యవసాయ కార్మికులకు వ్యతిరేకంగా వారి యొక్క హక్కులను, చట్టాలను కాలరాస్తున్నాడని విమర్శించారు. . ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ ప్రజలపై భారం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను, జీవోలను మార్చి వారి పొట్టలు కొడుతున్నారని తెలిపారు. మోడీ తీసుకొచ్చిన చట్టాలు, బిల్లులు అమలులోకి వస్తే దేశవ్యాప్తంగా పనిచేస్తున్న పరిశ్రమల కార్మికులకు రానున్న కాలంలో ఇప్పటి వరకు పొందుతున్న హక్కులు, సౌకర్యాలు లేకుండా పోనున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ఆసరా చేసుకొని కొన్ని యాజమాన్యాలు తన ఇష్టానుసారంగా కార్మికుల చేత పనిచేయించుకుంటాయని, తద్వారా కార్మికులపై మరింత నిర్బంధం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించిన వారికి నోటీసులు ఇచ్చి ఉద్యోగం నుంచి తీసేస్తారని అందుకే కార్మికులు యూనియన్ల ఆతీతంగా, ప్రాంతాల కతీతంగా ఐక్యంగా పోరాటాలు సిద్ధం కావాలని కోరారు.. ఈ ప్రభావం స్కీం వర్కర్స్, గ్రామపంచాయతీ కార్మికుల పైన పడనున్నదన్నారు.. భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తుందని,. విద్యుత్ ప్రైవేటీకరణ దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం చేయనున్నదని, అది గనుక అమలు జరిగితే రైతాంగం చేసిన కష్టమంతా కరెంట్ బిల్లులకే సరిపోతుందన్నారు. రైతాంగం అప్పులపాలై గతంలో మాదిరిగా ఆత్మహత్యల పరంపర కొనసాగనున్నదని ఆవేదన ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయాన్ని పడవుపెట్టి పట్టణాలకు వలసలు వెళ్లి కూలీ పనులు చేసుకోవాల్సిన పరిస్థితులు దాపురిస్తాయని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని స్కీం గా మార్చి నూటికి 60 శాతం నిధులు మాత్రమే కేంద్రం భరిస్తామని, మిగతా 40 శాతం రాష్ట్రాలు భరించాలని పార్లమెంట్ లో ఆమోదం తీసుకున్నదన్నారు. . ఈ చట్టాలను అమలు జరిపితే దేశంలో ఉపాధి హామీ పనులు బంద్ అవుతాయని , అందులో పనిచేస్తున్న వ్యవసాయ కార్మికులు, పేద రైతులు, అన్ని వర్గాల పేద ప్రజల బ్రతుకు ప్రశ్నార్థకంగా మారే పరిస్థితులున్నాయని తెలిపారు.. విత్తన సవరణ బిల్లు ద్వారా విత్తనాల ధరలు మరింత పెరుగునున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో విత్తన ఉత్పత్తి కేంద్రాల మీద కేంద్రం పెత్తనం చేయనున్నదన్నారు. విత్తనోత్పత్తిలో బహుళ జాతి కంపెనీల ప్రమేయం పెరగనున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నేటి కాలంలో కార్పొరేట్లకు 16 లక్షల కోట్ల రూపాయల రాయితీనిచ్చిందని అన్నారు. ఒక్కసారి కూడా రైతులకు రుణమాఫీ చేయలేదని గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలకు ప్రతి ఏటా బడ్జెట్ నిధుల కోతను విధిస్తూ పేదలకు సంక్షేమ పథకాలు అందకుండా వివక్ష ప్రదర్శిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. . పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచడం లేదన్నారు. కార్మికులను బానిసలుగా చూస్తూ రోజు వేతనం 265 రూపాయలు నిర్ణయించారని అన్నారు. ఈ వేతనంతో ఒక్క వ్యక్తి కూడా బ్రతకలేదని కుటుంబం ఎట్లా బతుకుతుంది అని ప్రశ్నించారు. రైతాంగానికి కనీస మద్దతు ధర పెంచేటప్పుడుగాని,, వ్యవసాయ కార్మికులకు కూలి రేట్లు పెంచేటప్పుడు బిజెపి ప్రభుత్వానికి చేతులు రావట్లేదని తెలిపారు. అందుకే కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 19వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న నిరసన సభలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని నర్సింహ్మా పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, సిఐటియు జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు కొమటిరెడ్డి చంద్రారెడ్డి,, కల్లూరి మల్లేశం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరిలు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి సిఐటియు టౌన్ నాయకులు మెంట ఎల్లయ్య అధ్యక్షత వహించారు జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మెతుకు అంజయ్య, ఆషా వర్కర్స్ యూనియన్ నాయకురాలు భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీ ప్రభుత్వం

**లేబర్ కోడ్స్, విబి జి రామ్ జి చట్టం, జాతీయ విత్తన చట్టం, విద్యుత్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలి**

**సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపు**

**మోటకొండూరు, జనవరి 18(వార్త వేదిక సూర్య):** కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ పేదలపైన, కార్మికులపైన, కర్షకులపైన, వ్యవసాయ కూలీలపైన బారాలు మోపుతున్నారని తెలంగాణ రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా, , సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొమటిరెడ్డి చంద్రారెడ్డి, కల్లూరి మల్లేశం , బొల్లు యాదగిరి కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని జయరాములు గార్లు విమర్శించినారు. ఇప్పటికైనా లేబర్ కోడ్స్, విబి జి రామ్ జి చట్టం, జాతీయ విత్తన చట్టం, విద్యుత్తు సవరణ బిల్లును వెంటనే మోడీ ప్రభుత్వం విరమించుకోవాలని వారు డిమాండ్ చేసినారు.

శనివారం రోజున మోట కొండూరు మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, విబి జి రామ్ జి చట్టంను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని, విత్తన చట్టంను రద్దు చేయాలని కోరుతూ " కార్మిక , కర్షక పోరుయాత్ర " కార్యక్రమంలో భాగంగా బస్సు యాత్ర మోట కొండూరు పట్టణంలోకి వచ్చిన సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం పార్లమెంటులో తమకు బలం ఉందని ఏకపక్షంగా కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు వ్యతిరేకంగా లేబర్ కోడ్స్, జి రామ్ జి చట్టం, జాతీయ విత్తన చట్టం, విద్యుత్ సవరణ బిల్లులను తీసుకొచ్చారని విమర్శించారు. మోడీ అధికారం చేపట్టిన తర్వాత కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారి కార్మికులకు, కర్షకులకు, వ్యవసాయ కార్మికులకు వ్యతిరేకంగా వారి యొక్క హక్కులను, చట్టాలను కాలరాస్తున్నాడని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ప్రజలపై భారాల మోపుతున్నారని విమర్శించారు. కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను, జీవోలను మార్చి వారి పొట్టలు



కొడుతున్నారని తెలిపారు.

మోడీ తీసుకొచ్చిన చట్టాలు, బిల్లులు అమలులోకి వస్తే దేశవ్యాప్తంగా పనిచేస్తున్న పరిశ్రమల కార్మికులకు రానున్న కాలంలో ఇప్పటి వరకు పొందుతున్న హక్కులు, సౌకర్యాలు లేకుండా పోతాయని అన్నారు. యాజమాన్యాలు తన ఇష్టానుసారంగా కార్మికుల చేత పనిచేయించుకుంటా యని, కార్మికులపై మరింత నిర్బంధం పెరుగుతుందని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తుందని అన్నారు. విద్యుత్తు ప్రైవేటీకరణ దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం చేయనున్నదని, అది గనుక అమలు జరిగితే రైతాంగం చేసిన కష్టమంతా కరెంటు బిల్లులకే సరిపోతుందని, రైతాంగం అప్పుల పాలై గతంలో మాదిరిగా ఆత్మహత్యల పరంపర కొనసాగనున్నదని అన్నారు. వ్యవసాయంను పడవాపెట్టి పట్టణాలకు వలసలు వెళ్లి కూలి పనులు చేసుకోవాల్సిన పరిస్థితులు దాపురిస్తాయని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని స్కీముగా మార్చి నూటికి 60 శాతం నిధులు మాత్రమే కేంద్రం భరిస్తామని, మిగతా 40 శాతం రాష్ట్రాలు భరించాలని పార్లమెంటులో ఆమోదం తీసుకున్నదని అన్నారు. దీన్ని అమలు జరిపితే దేశంలో ఉపాధి హామీ పనులు బందై అందులో పనిచేస్తున్న వ్యవసాయ కార్మికులు, పేద రైతులు, అన్ని వర్గాల పేద ప్రజల బ్రతుకు ప్రశ్నార్ధకంగా మారే పరిస్థితులున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. విత్తన సవరణ బిల్లు ద్వారా విత్తనాల ధరలు మరింత పెరుగునున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో విత్తన ఉత్పత్తి కేంద్రాల మీద కేంద్రం పెత్తనం చేయనున్నదని అన్నారు. విత్తనోత్పత్తిలో బహుళ జాతి కంపెనీల ప్రమేయం పెరగనున్నదని అన్నారు. రైతాంగానికి కనీస మద్దతు ధర పెంచే కాడ గాని, వ్యవసాయ కార్మికులకు కూలి రేట్లు పెంచే కాడ బిజెపి ప్రభుత్వానికి చేతులు రావట్లేదని అన్నారు. అందుకే కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 19వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న నిరసన సభలల్లో కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు, పేదల పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సి ఐ టి యు జిల్లా నాయకులు కొల్లూరి ఆంజనేయులు, మండల నాయకులు వడ్డేబోయిన మహేందర్, గోసంగి పరమేశ్వర్, బోగారం వీరాస్వామి, కొల్లూరి రమేష్, ఆదేపు ఇస్తారి, బి. సర్వయ్య, రవి , ఎం అశోక్, ఏ చంద్ర కళ, బి అరుణ, మైసయ్య, పెద్దులు, యాదమ్మ, ఎల్లమ్మ, ఉపేంద్ర, చంద్రమ్మ, స్వరూప, విఠల్, లావణ్య, భిక్షపతి, అంజయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్ బారాసపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం..

**మోత్కూరు,జనవరి 18(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి (బారాస ) దిమ్మెలను కూల గొట్టాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి కాకుండా ఒక వీధి రౌడీలా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొనతం యాకుబ్ రెడ్డి , బారాస మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ లు అన్నారు చేశారు ఆదివారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ సిఎం కెసిఆర్ , బారాసపై అనుచిత వాఖ్యలకు నిరసనగా స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బారాస మండల కమిటీ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల గుండెలలో ఉన్న గులాబీ జెండాలను ఏ ఒక్కరూ చెరుపెయలేరని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డైరెక్షన్ లో తెలంగాణ రాష్ట్రాన్ని పిక్కు తింటున్న రాక్షకులెవరో త్వరలో ప్రజలకు తేల్చుకుంటారని చెప్పారు.

తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చినందుకా.... కేసీఆర్ బొంద పెట్టడం...మీ తరం కేసీఆర్ బొంద పెట్టడం కాదు కదా.... దమ్ముంటే కేసీ ఆర్ ను టచ్ చేసి చూస్తే కేసీఆర్ శక్తి ఏమిటో తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బారాస మున్సిపాలిటీ గజ్జి మల్లేశం, రైతుబంధు మాజీ మండల అధ్యక్షులు కొండ సోంమల్లు, మండల బీసీ సెల్ అధ్యక్షులు పానుగుల్ల విష్ణు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా సభ్యులు దాసరి తిరుమలేష్, స్థానిక



నాయకులు మొరిగాల శ్రీను, చోల్లేటి నరేష్ , కూరెళ్ళ రమేష్, బందెల శ్రీను , లోతుకుంట అనిల్, మొరిగాల రాజు, కొంపల్లి రమేష్, కూరెళ్ళ పరమేష్, అన్నందాసు విద్యాసాగర్ , చుక్క అశోక్ , చెడుపల్లి రఘుపతి, కనుక రాజు, దండ్ల కళ్యాణ్, వడ్డేపల్లి నగేష్, జలాల్, చుక్క వెంకన్న, నల్లబోగుల సతీష్, వల్లందాసు సత్తయ్య గురజాల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను:**

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

యాదాద్రి భువనగిరి: యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట టౌన్, యాదగిరిగుట్ట రూరల్, బొమ్మలరామారం, గుండాల, అడ్డగూడూరు, ఆలేరు, భువనగిరి, భువనగిరి రూరల్, బీబీనగర్, తిరుమలగిరి, స్వర్ణగిరి దేవాలయం, రాజాపేట మండలాల విలేకర్లు కావలెను.

నల్లగొండ : చిట్యాల, నార్కట్‌పల్లి, కనగల్, తిప్పర్తి, మిర్యాలగూడ, మిర్యాలగూడ రూరల్, మాల్, మర్రిగూడెం, చింతపల్లి, గుర్రంపోడు, కోదాడ, సూర్యాపేట, నకిరేకల్, కట్టంగూర్, హుజూర్‌నగర్, మఠంపల్లి, త్రిపురారం, చందంపేట, దిండి మండలాలలో రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య క్యాలెండర్ ఆవిష్కరణ

**కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ తండ మంజుల నరసింహ గౌడ్**

**మాజీ జడ్పీటీసీ నరేందర్ గుప్తా**

**మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి**

**ఆత్మకూరు (ఎం) జనవరి 18 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు చెందిన వ్యక్తిగత నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన సర్పంచ్ తండ మంజుల నర్సింహా గౌడ్, మాజీ జడ్పీటీసీ నరేందర్ గుప్తా, మాజీ ఎంపీటీసీ మల్లారెడ్డి ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో వార్డు మెంబర్ సుదర్శన్ ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లారెడ్డి ,మాజీ వార్డు మెంబర్లు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,



ఎన్ఎస్యూఐ నాయకులు, సిపిఐ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిరు సన్మానం

**రామన్నపేట,జనవరి 18(వార్త వేదిక సూర్య):** ఎంప్లాయిస్ అసోసియేషన్ నీర్నెముల వారి ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి , ఉపసర్పంచ్ అవుల శ్రీశైలం యాదవ్, పాలకవర్గానికి ఆదివారం రోజున గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మన గ్రామ వాస్తవ్యులు బండ జగన్ మోహన్ రెడ్డి కూతురు బండ సౌమ్య ల్యాబ్ టెక్నీషియన్‌గా , ఎంబీబీఎస్ పూర్తి చేసిన తిరుగుడు మమత మల్లికార్జున్ కూతురు తిరుగుడు సాయి హర్షిత, ముత్యాల లింగయ్య రాణి కూతురు ముత్యాల దివ్య, నెర్లకంటి యాదయ్య కూతురు నెర్లకంటి అఖిలను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు యువత చెడు అలవాట్లు వైపు వెళ్లకుండ సన్మార్గంలో నడవాలని, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, యువత ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్న ఊరికి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు, అదేవిధంగా గ్రామ అభివృద్ధిలో మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అధ్యక్ష కార్యదర్శులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు గంగుల సోమేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నోముల యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుర్వి శ్రీనివాస్, తిరుగుడు మల్లికార్జున్, నోముల నరసింహ, గంగుల రామ్ రెడ్డి, నాగటి సోములు, నాగటి స్వామి, నోముల రాజశేఖర్, ముత్యాల మధు, ముత్యాల నవ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వెంకట్ రెడ్డి,విప్ ఐలయ్యను అభివృద్ధి పనులు కోసం కలసిన సర్పంచ్ చిన్నం బీరప్ప

**ఆత్మకూరు (ఎం), జనవరి 18 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం ఉప్పలపహాడ్ గ్రామ సర్పంచ్ చిన్నం బీరప్ప,మాజీ ఎంపిటీసి మర్యాల వెంకటేశ్వర్లు, మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్,స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలను మర్యాద పూర్వకంగా కలిశారు.వారు



మాట్లాడుతూ ఊరు అభివృద్ధికి సంబంధించిన పనుల కోసం ఉప్పలపహాడ్ నుండి మోదుబావిగూడెం వరకు కొత్తగా బీటీ రోడ్డు మంజూరు చేయాలని గ్రామానికి అనుసంధానంగా ఉన్న ఇతర కనెక్టివిటీ రోడ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. విన్నపంపై మంత్రి,ఎమ్మెల్యే అత్యంత సానుకూలంగా స్పందించారు.

# ఉపాధి హామీ పథకంపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలి

**మోత్కూరు,జనవరి 18(వార్త వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన వికాసి భారత్ ఉపాధి హామీ గ్రామీణ రాంజీ పథకంపై ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎడ్ల రాము డిమాండ్ చేశారు. ఆదివారం నాడు మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఈ పథకం రైతులకు పేద ప్రజలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నామని పేర్కొన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో 100 రోజుల పని దినాలను



ఉండేవని, భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత 125 రోజులు పెంచిందని, ఇది పేదలకు నిరంతరం ఉపయోగపడు తుందని పేర్కొన్నారు ఈ ఉపాధి పథకం ద్వారా గ్రామాలలో ఉన్నా ఊరి అభివృద్ధికి సంబంధిత చెరువులు కుంటలు పనులు జరుగుతున్నాయన్నారు.పేద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం ఉపాధి పనులు కల్పిస్తే భాజపాపై కొన్ని ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలతో ప్రజల్లో ప్రచారం చేయడం సరికాదన్నారు.

# సురేష్ కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం అందజేత

**యాదగిరిగుట్ట, జనవరి 18(వార్త వేదిక సూర్య):** ఇటీవల యాదద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మహబూబ్ పేట గ్రామంలో మారబోయిన సురేష్ ముదిరాజ్ స్వర్గస్తులైనందున తనతో కలిసి చదువుకున్న పదవ తరగతి ( 2007 - 2008) స్నేహితులు ఆదివారం రోజున 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో అంగిడి మహేష్, గాజుల నరేష్, తోటకూరి నవీన్, చిన్నం శ్రీకాంత్, పుల్లె నరేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## నేడు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు ఎమ్మెల్యే రాక

**మోత్కూరు,జనవరి 18(వార్త వేదిక సూర్య):** మోత్కూరు పురపాలక సంఘ పరిధిలో నగరాభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన 15 కోట్ల రూపాయలతో బీటి, సీసీ రోడ్లు, వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలకు ఈనెల 19న ఉదయం 10:30 గంటలకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ విచ్చేస్తున్నారని మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

## గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రెసిడెంట్‌గా వనం సంగీత యాదవ్ నియామకం




**సికింద్రాబాద్, జనవరి 18(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర అఖిల భారత యాదవ మహాసభ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రెసిడెంట్‌గా వనం సంగీత యాదవ్ ను నియమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నాకు ఈ అవకాశాన్ని కల్పించిన యాదవ సంఘ నేతలందరికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తు... పార్టీలకు అతీతంగా కుల సంఘానికి నా సేవలు ఎల్లపుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ఉన్నారు.

## కేతావత్ ప్రవీణ్ నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేతావత్ భిల్యా నాయక్

**దేవరకొండ, జనవరి 18(వార్త వేదిక సూర్య):** చింతపల్లి మండల పరిధిలోని ప్రశాంత పూరి తండా కు చెందిన బిఆర్ఎస్ యువ నాయకులు కేతావత్ ప్రవీణ్ నాయక్ జన్మదినం సందర్భంగా కేక్ కట్



చేయించి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో కేతావత్ కిషన్ నాయక్,కేతావత్ శ్రీను నాయక్, నర్సింహ నాయక్, శ్రీను, జగన్ నాయక్, గోపాల్, ప్రవీణ్,జటావత్ మోతిరాం, కిషన్,బాల్సింగ్ నాయక్,షపి,గిరి, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### అదిమల్ల సాయి కుమార్ కంటిచూపు ఆపరేషన్‌కు సహకరించిన

## బిఆర్ఎస్ నాయకులు వడ్త్య రమేష్ నాయక్

**దేవరకొండ, జనవరి 18(వార్త వేదిక సూర్య):** చింతపల్లి పట్టణ కేంద్రానికి చెందిన అధిమల్ల సైదులు గారి కుమారుడి అదిమల్ల సాయి రెండు కంటిబి.ఆర్.ఎస్ చూపులు ఆపరేషన్ కు



సహకరించిన బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ వారి కుటుంబ సభ్యులు శాలువాతో సత్కరించారు. కంటి చూపు ఆపరేషన్ ద్వారా అదిమల్ల సాయి కుమార్ కు చూపు రావడం జరిగింది.

## తెలంగాణ ఉపాధ్యాయ సంఘం టిపియూఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్ ఎన్నిక

**దేవరకొండ, జనవరి 18(వార్త వేదిక సూర్య):**



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీ పీ యు స్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కట్టె బోయిన శ్రీనివాస్ యాదవ్ ని ఎంపిక చేసినట్టు తెలంగాణ రాష్ట్ర టీపీ యూఎస్ అధ్యక్ష ,కార్యదర్శులు ఓర్నాలరాజశేఖర్ తెలకలపల్లి పెంటయ్య తెలిపారు. ఆదివారం రోజు హైదరాబాద్ జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో కౌన్సిల్ సభ్యులుగా కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్ ని ఎంపిక చేసినట్టు తెలిపారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఎల్లప్పుడు ముందుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ,జిల్లా మరియు మండల నాయకులు శ్రీనివాస్ కు అభినందలు తెలిపారు.





# శివరాంపల్లిలో 'రక్తదాన మహాయజ్ఞం'

## తలసేమియా చిన్నారుల కోసం కదిలిన ప్రాణదాతలు!

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 18(వార్త వేదిక సూర్య):** సమాజంలో మానవత్వం ఇంకా బతికే ఉందని నిరూపిస్తూ, తలసేమియా వంటి ప్రాణాంతక వ్యాధులతో పోరాడుతున్న చిన్నారులకు మరియు రోగులకు ప్రాణదానం చేసే ఉద్దేశంతో శివరాంపల్లిలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం ఒక మహాయజ్ఞంలా విజయవంతమైంది. అఖిల భారతీయ మార్వాడీ యువజన సంఘం, జిందగీ ఫౌండేషన్, హెల్పింగ్ హ్యూమన్స్ ఫౌండేషన్ మరియు కరామా ఫౌండేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ బృహత్తర సేవా కార్యక్రమం నిర్వహించారు.

ఈ రక్తదాన మహాయజ్ఞానికి కార్గిల్ యోధుడు నాయక్ దీపక్ చంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "యుద్ధ క్షేత్రంలో సైనికుడు శత్రువుల నుండి దేశాన్ని రక్షించడానికి రక్తం చిందిస్తే, రక్తదాతలు తోటి మనిషి ప్రాణాన్ని కాపాడటానికి రక్తాన్ని అందిస్తున్నారు. తలసేమియా బాధితుల కోసం మీరు చేసే ఈ త్యాగం వెలకట్టలేనిది" అని కొనియాడారు. ఆయన ప్రసంగం అక్కడ ఉన్న యువతలో మరియు దాతల్లో గొప్ప స్ఫూర్తిని నింపింది.

మహిళల విశేష భాగస్వామ్యం



శిబిరం ప్రారంభమైనప్పటి నుంచే వివిధ ప్రాంతాల నుండి రక్తదాతలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. గతంలో ఈ సంస్థల ఆధ్వర్యంలో సుమారు 3,764 మంది దాతలు పాల్గొని, రికార్డు స్థాయిలో 2,81,087 యూనిట్ల (మిల్లీలీటర్ల పరిమాణంలో) రక్తాన్ని సేకరించిన చరిత్ర ఉంది. అదే ఉత్సాహంతో నేడు కూడా వందలాది మంది ముందుకు వచ్చారు. ముఖ్యంగా మహిళలు సైతం భయం వీడి, అత్యంత ఉత్సాహంగా రక్తదానం చేయడం ఈ శిబిరంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రక్తం కోసం ప్రతి నెలా ఆసుపత్రుల చుట్టూ తిరిగే తలసేమియా బాధితుల తల్లిదండ్రులు ఈ శిబిరానికి విచ్చేశారు. ఇంత పెద్ద ఎత్తున తమ పిల్లల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహక సంస్థలకు వారు చేతులెత్తి మొక్కుతూ, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. "మా పిల్లల ప్రాణాలను కాపాడుతున్న దాతలు మాకు దేవుడితో సమానం" అంటూ వారు ఉద్వేగానికి లోనయ్యారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు శాలువాతో సత్కరించి, వారి సేవను గుర్తిస్తూ ప్రశంసా పత్రాలను (సర్టిఫికెట్స్) అందజేశారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ.. దాతల సహకారం వల్లే ఇటువంటి భారీ కార్యక్రమాలు సాధ్యమవుతు న్నాయని, ప్రాణదాతలుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ మార్వాడీ యువజన సంఘం ప్రతినిధులు, జిందగీ ఫౌండేషన్ సభ్యులు, హెల్పింగ్ హ్యూమన్స్ మరియు కరామా ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొని శిబిరాన్ని దిగ్విజయం చేశారు.

# దేవరకొండ ఖిల్లాపై మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయం

**-మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పడం ఖాయం**

**-రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతుంది**

**-రెండు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా పట్టణాలకు ఇవ్వని ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీనే**

**రెండు సంవత్సరాల్లో పట్టణాలకు ఇచ్చిన నిధులు, చేసిన అభివృద్ధిని చూపించి ఓట్లు అడగాలని కాంగ్రెస్ నేతలకు సవాల్**

**-రాష్ట్రంలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టిన మొదటి మున్సిపాలిటి దేవరకొండ**

**-బిఆర్ఎస్ పార్టీ హయాంలో దేవరకొండ పట్టణం అబివృద్ధి**

**-మిషన్ భగీరథ ద్వారా దేవరకొండ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ హయాంలో మంచి నీటి సమస్య శాశ్వత పరిష్కారం**

**-6కోట్లతో దేవరకొండ పట్టణంలో విద్యుత్ సమస్య పరిష్కారం**

**-బిఆరస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ, జనవరి 18(వార్త వేదిక సూర్య):** దేవరకొండ ఖిల్లాపై మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయం అని బిఆరస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన దేవరకొండ మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెబుతారని ఆయన తెలిపారు.పట్టణ ప్రాంతాల ప్రజలు కాంగ్రెస్ పార్టీపై తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని, రెండు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా ఏ పట్టణానికి చెల్లించని ఏకైక ప్రభుత్వంగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోతుందని ఆయన అన్నారు.కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనలో పట్టణాల్లో పరిపాలన పూర్తిగా పడకేసిందని, పారిశుద్ధ్యం నుంచి ప్రతి అంశంలో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.గత ప్రభుత్వం కేటాయించిన అభివృద్ధి కార్యక్రమాలకు మరోసారి శిలాఫలకాలు వేయడం తప్పించి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పని ఒక్కటి కూడా లేదన్నారు.ఒకవైపు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెడుతూ మరోవైపు పట్టణాలను పడుకోబెట్టి ఏ ముఖం పెట్టుకొని కాంగ్రెస్ ఓట్లు అడుగుతుందన్నారు అని ఆయన అడిగారు.

ఈ రెండు సంవత్సరాల్లో ఆయా పట్టణాలకు చేసిన అభివృద్ధి, ఇచ్చిన నిధులు వివరించి ఓట్లు అడగాలని కాంగ్రెస్ నేతలకు ఆయన సవాల్ చేశారు.పంచాయతీరాజ్ ఎన్నికల్లో అధికార పార్టీ అరాచకాలను తట్టుకొని మంచి ఫలితాలు సాధించామని, అదే స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.కలిసికట్టుగా పోరాడి ఎన్నికల్లో మంచి విజయం నమోదు చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టిన మొదటి మున్సిపాలిటి దేవరకొండ అని ఆయన గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో దేవరకొండ పట్టణం అబివృద్ధి కావడం జరిగింది అని ఆయన తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా దేవరకొండ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ హయాంలో మంచి నీటి సమస్య శాశ్వత పరిష్కారం కావడం జరిగింది అని ఆయన తెలిపారు. 6కోట్లతో దేవరకొండ పట్టణంలో విద్యుత్ సమస్య పరిష్కారం చేయడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు.

ఈ సమావేశంలో పార్టీ నాయకులు కేతావత్ బిల్యా నాయక్, నేనావత్ కిషన్ నాయక్, వడత్య రమేష్ నాయక్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, పల్లా ప్రవీణ్ రెడ్డి, గాజుల ఆంజనేయులు, చింతపల్లి సుభాష్, బొడ్డు గోపాల్, నీల రవికుమార్, విరమోని అంజి గౌడ్, సంకు కొండల్ రెడ్డి,బొడ్డుపల్లి కృష్ణ,పొట్ట మధు,వాజిద్ పాషా,రమావత్ తులిసిరం ,జనీబాబ, మకాం చంద్రమౌళి, ఇలియాస్ పటేల్, పగడిమర్రి నాగరాజు,జమీర్ బాబా, ఆఫ్రోజ్,బాబా, చిత్రం యేసోబ్,సత్తార్,పల్లా లోహిత్ రెడ్డి,నజీర్, పొట్ట మురళి, మడం రాములు, లెండల లక్ష్మీకాంత్, జానీ,సతీష్,అంజి,శ్రీను, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పుర పోరుకు సిపిఎం సిద్ధం

**ఎండి జహంగీర్ సిపిఎం జిల్లా కార్యదర్శి**

**భువనగిరి, జనవరి 18(వార్త వేదిక సూర్య):** భువనగిరి పట్టణ మున్సిపాలిటీలో పోటీకి చేయడానికి సిపిఎం సిద్ధంగా ఉన్నదని సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని సుందరయ్య భవన్ లో పట్టణ విస్తృతస్థాయి సమావేశం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య అధ్యక్షతన జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని వారు అన్నారు. పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన సిపిఎం పోరాటం చేయడంలో ఎనలేని కృషి చేసిందన్నారు. ఇండ్లు ,ఇండ్ల స్థలాల కోసం దశల వారి పోరాటాలు నిర్వహించి పేద ప్రజలకు ఇండ్లు ఇప్పించడంలో సిపిఎం పాత్ర






ముఖ్యమైందన్నారు. ఇప్పటికీ 700 సర్వే నెంబర్లో పట్టాలిచ్చిన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని పోరాటాలు చేస్తున్నారని అన్నారు.ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఎర్రజెండా అండగా ఉంటుందని వారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరుస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన రాజలేని పోరాటాలను నడుపుతుందన్నారు. నిరంతరం ప్రజల కోసం పోరాటం చేసే సిపిఎం అభ్యర్థులను భువనగిరి మున్సిపాలిటీలో గెలిపించాలని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు, సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ ,సిపిఎం సీనియర్ నాయకులు గద్దె నరసింహ, కొలుపుల వివేక్ సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వనం రాజు, కల్లూరి నాగమణి, పట్టణ కమిటీ సభ్యులు వల్దాస్ అంజయ్య, బర్ల వెంకటేష్, దాసరి మంజుల ,పర్వతం బాలకృష్ణ, చింతల శివ, సిపిఎం పట్టణ నాయకులు బండి రవి, బండి వెంకటేష్, గంగయ్య, ఈర్ల రాహుల్, లక్ష్మయ్య, లలిత, రాణి, , కవిత, జంగమ్మ నవనీత నరసింహ, గీస అంజయ్య పాల్గొన్నారు.

## బహుమతులు అందజేత

**గట్టుప్పల, జనవరి 18(వార్త వేదిక సూర్య):** లైట్ అండ్ లైఫ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మండల కేంద్రం లో నిర్వహించిన జిల్లాస్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడలను ఆదివారం నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్



ప్రధాన కార్యదర్శి వి రమణ ,సర్పంచ్ నామని జగన్నాథం, మాజీ జెడ్పిటిసి చండూర్ శ్రీ కర్నాటి వెంకటేశం , తెలంగాణ కురుమ యువజన సమితి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ కుండే వెంకటేష్ , ఇడం శ్రీనివాస్ లైట్ అండ్ లైఫ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు దోర్నాల వినయ్ కుమార్ ఉపాధ్యక్షులు భీమగాని సుభాష్ , సహాయ కార్యదర్శి నేలశీటి రాజు మరియు యూత్ సభ్యులు పున్న నరేందర్, మల్లేష్ ,టి. తిరుమలేష్, పి. లింగస్వామి,ఈ. ప్రసాద్, సి.హెచ్. ప్రభాకర్, డి. కుమారస్వామి, గౌతమ్, రాము, నామనీ వెంకటేష్, జీవన్, వాసు, ఉపేందర్ గారు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**